
# ఆప్తమిత్రుడు



శ్రీ కంచిభట్ల కృష్ణమూర్తి

జానకిరావు తన పల్లెటూరి పనులలోబడి వెంకటేశ్వరావు పెళ్ళిమాట మరచిపోయాడు. తనప్రాణస్నేహితుడైనప్పటికీ అతని పెళ్ళికివెళ్ళడం అంత ఉత్సాహవంతంగా కనబడలేదు. అంతకన్న ఆ పల్లెజీవితం గడపడమే ఆనందదాయకంగా ఉంది. ప్రస్తుతం పెళ్ళికి వెళ్ళడంమాటే మరచిపోయేడు. ఆ ఊళ్ళో ఒకపెద్దపాకకట్టి దానిలో రాటాలుపెట్టి రైతులు, పాలేళ్ళు, స్త్రీలు, పిల్లలు అందరిచేత నూలు వడికిస్తున్నాడు. ప్రతిరోజు వారికి అక్షర జ్ఞానం కల్గిస్తున్నాడు. అమాయకులైన ఆ ప్రజలు అడిగే వింతప్రశ్నలు జానకిరావుని ఆశ్చర్య పరుస్తూవున్నవి. దారిలో కలసి మెలసి పనిచేయడమే అతనికి ఉత్సాహకరంగా ఉంది. ఈ ఉత్సాహంలో అతడు తనతల్లిమాట, తుదకు ఎవరి కొరకై యిల్లుకూడా వదలిపెట్టివచ్చేడో ఆ సరోజినిమాటకూడా మరచిపోయాడంటే అతిశయోక్తి

జానకిరావు తెల్లవారుఝాముననే పొలంవెళ్ళి కుప్పచూసుకుని తిరిగివచ్చి, తన కార్యక్రమం ప్రకారం అన్నిపనులు చేసుకోవడం మొద



లెట్టేడు. కాకి అరపుతో ప్రొద్దుపొడిచింది. కాకిని తరిమివేసి ఆవుకి, గేదెకి గడ్డివేసి, చిట్టుపెట్టి, పాలుపితికి దాలిలోపెట్టేడు. ఆరునెలల అలవాటు మీద ఈపనులు అతితేలికగా చేసుకోపోయేడు. తరువాత దొడ్డిలో అరుగు శుభ్రంచేయ నారంభించాడు. మధ్యలో ఎందుకో ప్రక్కకిచూసేడు తల యెత్తి. వెంకటేశ్వరరావు తెల్లబోయి చూస్తూ నిలబడ్డాడు! జానకిరావుకూడా తెల్లబోయి, ఒక్క నిమిషంవరకు తాను చూసేది నమ్మలేకపోయేడు. "వెంకటేశం!" అని కేకపెట్టి ఒక్కగంతులో వెళ్ళి అతనిని కౌగలించుకోబోయేడు. వెంకటేశ్వరరావు అతనిపేడచేతులు చూపిస్తూ వెనక్కి తప్పుకుని "కొంచెం ఆ చేతులు కడుక్కోనిరా, నా మొహాన్ని పామకు" అన్నాడు జానకిరావు నవ్వి. గబగబా చేతులుకడుక్కున్నాడు. ఇద్దరూ పాకలోకి వెళ్ళేరు.

"ఏమిట్రా కబుర్లు?"

"ఏముంది? చూడగా చూడగా గుఱ్ఱం గాడిద యిందిట. ఏమిటీవేషం?" అన్నాడు వెంకటేశ్వరావు.

"ఇది నీకు ఆశ్చర్యం కలిగిస్తుందా?"

"ఈ ముతకగుడ్డలేమిటి? ఈ అంగోస్త్రపు గుడ్డ ఏమిటి? నీ చొక్కాలు, పంట్లాములు ఏమయ్యేయి?" అంటూ వడివడిగా అన్నాడు.

జానకిరావు చిన్నసవ్వునవ్వాడు.

"అవిలేవు. తెచ్చుకున్నవి రెండూ చిరిగిపోయేయి. అయితే ఏం? ఇవే నాకు చాలా బాగున్నాయి. ఇలాంటి పల్లెటూరిలో యింతకంటె ఏం కావాలోయ్? నువ్వుకూడా యిక్కడేఉంటే రెండు రోజుల్లో అంగవస్త్రాలు కట్టడం మొదలు పెడతావు.

"ఆఖరికి పొలం వ్యవసాయం మహాగొప్పపని చేసిందికదూ. ఈపేడ అలకడం ఏమిటి, ఈ..." అంటూ వుండగా జానకిరావు అడ్డువచ్చి, "ఓ, మరచిపోయేను. నీపెళ్ళి ఎప్పుడు?" అంటూ.

వెంకటేశ్వరరావు చేయిపట్టుకున్నాడు. అతడు తెల్లబోయేడు. "ఎప్పుడా? ఎప్పుడో నీకు ఉత్తరం వ్రాసేనే. నువ్వు సరిగా చదవలేదూ?" అన్నాడు.

"ఏదో తారీఖు జ్ఞాపకంలేదు. అయినా తారీఖులు వస్తూన్నాయని బెంగపెట్టుకుని కూర్చోవాటానికి ఇది పట్టణంకాదు. ఈ ఊళ్ళో జీవితం తారీఖులు లేకపోయినా, గంటలు లేకపోయినా గడుస్తుంది. రిస్టువాచీలు లేకపోయినా యిక్కడ బ్రతికి ఉండవచ్చు. వారాలు, అమావాస్య పౌర్ణిమలు, ఋతువులతోనే ఈ ఊరు సుఖవంతంగా నడుస్తూవున్నది. తారీఖులమాట మరచేపోయాను. తారీఖుల అవసరం మనుష్యులకంటె క్యాలండర్లకే ఎక్కువ. ఏమంటే అవిలేకపోతేమాత్రం నేను బ్రతికిఉండలేదు? మొత్తానికి నీపెళ్ళి తారీఖు మరచిపోయేను."

వెంకటేశ్వరరావు ఈ ఉపన్యాసంవిని యింకా ఆశ్చర్యపడ్డాడు, తానంటే అంతప్రేమించేవాడికి ఇంత అశ్రద్ధ ఎలా వచ్చిందా అని. జానకిరావుకి బాహ్యప్రపంచదృష్టిలేదని తెలిసింది అతనికి.

"అలాగా నీకు నాపెళ్ళి గురించిన ఆలోచనే లేదన్నమాట" అన్నాడు మెల్లిగా.

"ఏం?"

"నాపెళ్ళికి నువ్వు రావాలనుకోలేదన్నమాట!"

"లేదు."

జానకిరావుకి ఇంతవిరక్తి ఎందువల్ల కలిగిందో తెలుసుకోలేకపోయేడు వెంకటేశ్వరరావు.

"ఏంరా, జానీ! మమ్మల్నందరినీ మరచిపోయినట్లున్నావే?" అని వెంకటేశ్వర్రావు మళ్ళీ అడిగాడు.

జానకిరావు "మరచిపోయేనా?" అని వెర్రినవ్వునవ్వేడు.

"ఏమిట్రా? అలా తెల్లబోయి చూస్తావు? పిచ్చిపట్టినవాడిలా మాట్లాడతావేమిటి?"

"ఏం?"

"నువ్వు ఇంతగా మారిపోతావని అనుకోలేదు. ఇన్నాళ్ళున్నావు, ఒక్కఉత్తరం ముక్కైనా వ్రాయలేదేం? వ్రాయమని చెప్పేనుకూడా?"

జానకిరావు తలవంచి కొంచెంసేపు ఆలోచించి అన్నాడు, "ఉత్తరమా? ఏమని వ్రాయను? ఎవరికి వ్రాయను? ఎవరికీ ఏమీ వ్రాయకుండాఉంటేనే ఉత్తమం అనిపించింది. అయినా ఉత్తరానికి డబ్బులెక్కడివి?" అన్నాడు జానకిరావు.

"అంతడబ్బులే లేవూ?"

"నీదగ్గర ఏమేనా దాచుతానా?"

"ఎవరినేనా అడిగితే అణాడబ్బులేనా ఇవ్వరేరు?"

"ఒకర్ని డబ్బులడిగేమాటఉంటే రాజమండ్రీ వదలిపెట్టి రాకనేఉందును." అన్నాడు జానకిరావు.

"మరి పొలం సేద్యం?"

దానికి రైతు సహాయం చేసేడని చెప్పాడు.

వెంకటేశ్వరరావు ఒక్కనిమిషం మాట్లాడలేదు. "పోనీ ఎవరిచేతనేనా కబురు పంపించలేకపోయేవా?" అన్నాడు.

"కబురు ఎవరికి పంపించాలి? నీకు. ఎవరిచేత పంపను? ఈ ఊరినించివెళ్ళితే నీ ఇల్లు ఎక్కడ వెతుక్కోగలరు?"

"నాకేమిటిరా? మీ అమ్మగారికక్కబురు పంపక్కర్లేదురా? ఆవిడ ప్రతిరోజూ ఎంత ఏడుస్తుందనుకున్నావు, నీకోసం?"

"నేనేం చెయ్యను?"

"ఓరి, ఎంతమాటన్నావురా! మీ అన్నయ్యమాట వదలితే వదలేవు, పోనీ ఆవిడ, ఆతల్లిమాటేనా చూశేవా? ఆవిడ దుఃఖం నీకేం తెలుస్తుంది?"

జానకిరావు క్రిందికిచూస్తూ ఆలోచిస్తున్నాడు.

"ఇప్పుడు వెళ్ళిపోదామా?" అన్నాడు వెంకటేశ్వర్రావు.

"నేను రాలేనురా," అన్నాడు కిందకు చూస్తూనే జానకిరావు.

"వెంకటే:—"ఇదేమిటి? ఎల్లుండి నాపెళ్ళి అయిదురోజుల తరువాత (అని చటుక్కున నాలిక కరచుకుని) ఆ, ఆ, నువ్వు రావాలి."

"అయిదు రోజుల తరువాతేమిటి?" అని తల ఎత్తి జానకిరావు అడిగాడు.

"అబ్బే, ఏమీలేదు. నాలుగైదు రోజుల తరువాత వచ్చివేద్దువుగాని అనబోయేను." అన్నాడు వెంకటేశ్వర్రావు.

"నేను ఈ ఊరు వదలిపెట్టి రాలేను."

"నీకేం మతిపోయిందా? ఈ ఊరువదలిపెట్టి రానంటావేమిటిరా?"

"ఎలా వదిలిపెట్టను? ఈ ఊరికి వచ్చింది మొదలు దీనిలో కలిసిపోయేను. ఈ ఊళ్ళో తిండి తిన్నాను, ఈ ఊరివాళ్ళతోకలిసి తిరిగేను. ఆరునెల్లనుంచి విడవకుండా ఈ ఊళ్ళో నా జీవితం గడిపేను. ఈ ఊళ్ళో వాళ్ళందరి జీవితాల్ని మంచిత్రోవలోకి తీసుకురా ప్రయత్నిస్తున్నాను. ఈ ఊరిని ఒక ఆదర్శప్రాయమైన జాతీయ గ్రామంగా తయారు చేయ సంకల్పించేను." అంటూ జానకిరావు కారణాలు చెప్పాడు.

వెంకటేశ్వరరావు నిశ్శబ్దంగా వింటున్నాడు. జానకిరావు యింకా అదే ధోరణిలో మాట్లాడుతూ వున్నాడు.

..."చూడు, ఈపాక నాచేతితో నేను కట్టుకున్నాను. దీన్ని వదలిపెట్టగలనా? ప్రతిరోజూ ఈ అరుగుమీద పడుక్కుంటున్నాను. దీన్ని వదలిపెట్టగలనా? ప్రతిరోజూ ప్రొద్దున్నేలేచి పొలానికి పోతున్నాడు. నాకు ఇక్కడ అందరు ఆత్మబంధువులైపోయేరు. మేమందరం ఒకరి జీవితంలో ఒకరు ప్రవేశించేము. వారిని నేను, నన్ను వారు వదలిపెట్టి ఉండడానికి కష్టపడుతాం. పట్టణంలో ఇంతటి అమాయకులు, సహృదయులు మచ్చుకైనా కనబడరు. వీరందరినీ నేను వదలిపెట్టగలనా? వారి జీవితాలని బాగుచేయడానికి ఇక్కడ ఒక రాటపుసాల, ఒక బడీపెట్టేను. వాటిని నేనే నడుపుతున్నాను. వాటిని వదలిపెట్టగలనా? ప్రతిరోజూ ఈ ఊళ్ళోవాళ్ళందరినీ ప్రోగుచేసి, వారి కష్టసుఖాలు కనుక్కొని, వారికి సలహాలు చెప్పడంలో వారితో యేకమైపోతున్నాను. వారిలోంచి విడిపోయి ఎలా రాగలను? ఇప్పుడేనా నా మనస్సులోని కష్టం నీకు అర్థమయిందా?"

వెంకటేశ్వరరావు ఇదంతా విన్నాడు. అతనికి విసిగెత్తిపోయింది.

"ఇదేమిటిరా? విన్నకాక మొన్నవచ్చేవు ఇక్కడికి దీన్ని వదలిపెట్టలేనంటావేమిటి? పిచ్చి పట్టేఉంది" అన్నాడు.

"నీకు అంత తేలిగ్గా కనబడుతు

"దాల్లే, నీ వైరాగ్యం నువ్వూను."

"నాకు వైరాగ్యం వచ్చిందనుకున్నావా? వైరాగ్యం అంటే దేనిమీదాకూడా ప్రేమ ఉండదని. కాని నాకు ఈ ఊరుమీద, ఈ మనుష్యుల మీద, ఈ పొలాలమీద, ఈ పనులమీద ప్రేమఉంది. వాటిని వదలిపెట్టడం అంటే ఏదో చేతికివచ్చిన ఐశ్వర్యాన్ని పోగొట్టుకొనేలాగే కనబడుతూంది "

"వీటి అన్నిటిమీద ఇంత ప్రేమ ఉందన్నావు. మరి సరోజినిమాటః" అంటూ వెంకటేశ్వర్రావు యెదురు ప్రశ్న వేశాడు.

జానకిరావు వెంకటేశ్వరరావువైపు చూసేడు ప్రక్కకి తిరిగేమి ఆలోచించేడు. ఈ ఆలోచన మెరుపువేగంలో సాగింది. తాను తన ఇల్లువదలిపెట్టి వచ్చినప్పటినుండి ఇప్పటివరకు జరిగిన సంగతులన్నీ ఒక్కసారి జ్ఞాపకంవచ్చేయి జానకిరావుకి. ఈ ఊరువచ్చిన తరువాత ఇంతవరకు ఈ ఆలోచనలేదు అతనికి. తన గ్రామ జీవితంలో అన్నీ మరచిపో ప్రయత్నించేడు. కాని అప్పుడప్పుడు సరోజినిని జ్ఞాపకం చేసుకునేవాడు. ఆమెపై ప్రేమ అతని హృదయాంతరాళంలో అణగిఉంది. గవిరెన్న గవరయ్యలని చూసినప్పుడు తన అన్నమాట జ్ఞాపకంవచ్చేది. వెంటనే అది మరచిపో ప్రయత్నించేవాడు. కొంచెం తీరుబడిగాఉన్నప్పుడు, చల్లటివేళలలో పల్లెటూరి పిల్లగాలుల నాస్వాదిస్తూ కూర్చునప్పుడు తన తల్లిమాట జ్ఞాపకంవచ్చేది కళ్ళ నీళ్ళు రాబోయేటంతలో అతడు మనస్సుని దిట్టపరచుకునేవాడు.

ప్రస్తుతం తోచిన ఆలోచనలలో వెంకటేశ్వరరావు అడిగిన ప్రశ్నయే మరచిపోయాడు జానకిరావు. ఈ ఆలోచనలలో సరోజినిపై తనకున్న ప్రేమ ఏమీ క్రొత్త అనిపించలేదు అతనికి. తుదకు అతనికితేలిన ఉద్దేశమేమిటంటే. తాను ఇంటి దగ్గరనుంచి పైడిపాలెం వచ్చివేయడం చాలా మంచిపని అయిందనీ, దేవుడే అవిధంగా కోరి తన అడుగులను ఆ పైడిపాలెం వైపు త్రిప్పేడనీ.

వెంకటేశ్వరరావు రెండు నిమిషాలవరకు జవాబుకొరకు చూసేడు. కాని ఆలోచనలో మునిగి ఉన్న జానకిరావు నోరు మెదల్పలేదు. "ఏంరా, మాట్లాడవు? "అన్నాడు, జానకిరావు ఉలిక్కిపడి "... అడిగేవు?" అన్నాడు.

"అప్పుడే మరచిపోయేవన్న మాట:" అని కొంచం గట్టిగా అన్నాడు వెంకటేశ్వర్రావు.

"ఏమిటి, సరోజినిమాటేనాః నేను సరోజినిని మరచిపోయే ననుకున్నావాః....లేదు." అన్నాడు జానకిరావు.

"అయితే ఆమెను చూడడానికేనా రావేం. నేను రమ్మనగానేః ఆమెతో ఇంక నీపెళ్ళి అవదనేనాః"

"నాలోని పరివర్తనం నువ్వు యింకా గ్రహించలేకపోయేవాః నే నిక్కడికి రావడం చెడిపోవడానికికాదు. అది చాలా మంచిగానే పరిగణించింది దేవుడే కోరి నన్నిలాపంపించేడని ఇప్పుడు నాకు తెలుస్తుంది. నేను ఇక్కడికివచ్చేక మిమ్మల్నందరినీ మరచిపోయిన మందమతిని అవలేదు. మీ అందరిమాటలూ గౌరవించని తుంటరిని కాలేదు. దానికి బదులు మీ ఊళ్ళో నాకు ఉన్న దుస్వభావాలన్నీ ఇక్కడ మాయమయ్యాయి. దానికన్న ఎక్కువగా, ఇక్కడి రైతులందరికీ మంచి సహాయంచేసేను. వారు ఇదివరకు కంటె ఇప్పుడెన్నోరెట్లు బాగుపడ్డారు. ఏం, ఇదేమీ వారి మంచికోసం కాదూః నిన్ను ఆర్టేసేవు ఈమాటలతో వినిగించనులే. నువ్వు నీపెళ్ళికి రమ్మన్నావు. మొదట నేను రాదలచుకోలేదు. కాని ఇప్పుడు నువ్వే నన్ను స్వయంగా రమ్మన్నావు కనుక నేను నీతో తప్పకుండావస్తాను. కాని యీ వాళ ఇక్కడ కొన్ని పనులున్నాయ్. రేపు ప్రొద్దున్నే బయలుదేరుదాం' అంటూ జానకిరావు స్నేహితుని నచ్చజెప్ప జూచాడు.

"నీ పుణ్యమా అని త్వరగా తేల్చేవు బాబు. అయితే పద వెంటనే వెళ్ళిపోదాం లేకపోతే నా పెళ్ళి కాస్తా మించబెట్టేస్తావు" అంటూ చిన్న నవ్వు నవ్వుకున్నాడు.

జానకిరావు ఇష్టం చొప్పున ఆరోజున ఆగి మర్నాడు బయలుదేరడానికి వెంకటేశ్వర్రావు ఒప్పుకున్నాడు.

"ఈవేళతో నూర్పు ఆఖరు. ఇప్పుడు ఎగరబోత అవుతుంది. పొలంలోనే పురికట్టి ఉంచేస్తాం ధాన్యం ఎల్లుండి అక్కడే అమ్మడానికి నీ పెళ్ళికిపెట్టిన ముహూర్తమే పెట్టేనన్న మాట. కాని అముహూర్తం బలం దీనికి లేదేమో, చూడు, ఈపని జరిగేలాలేదు. పైగా నీ పెళ్ళి నన్ను ఆకర్షిస్తోంది." అని వెంకటేశ్వరరావుకి కొన్ని కాగినపాలు ఇచ్చి రాటపుశాల దగ్గరికి తీసుకువెళ్ళేడు. త్రోవలో జానకిరావు "అయితే మనం అనుకున్నమాట మరచిపోయేవా కట్నం విషయంలోః" అన్నాడు.

"కట్నం నేను పుచ్చుకుంటానురాః జానీః" అన్నాడు వెంకటేశ్వర్రావు.

రాట్నపుశాల గుమ్మంలో గవిరెన్న, గవరయ్యలు కనబడ్డారు.

గవిరెన్నా! ఇదిగో మావాడు వెంకటేశ్వర్రావు వీడికేపెళ్ళి" అంటూ పరిచయంచేశాను.

గవి:—అలాగటండీ మాతోచెప్పేరు కాదేంః

జానకి:—నేను వెళ్లననిచెప్పేను. కాని వీడు బలవంత పెడుతున్నాడు రమ్మని అంచేత వెళ్ళి పెళ్ళి అవగానే వస్తాను.

గవిరెన్న:—సరేలెండి, కాని అదే వెల్లడం వెళ్ళిపోక తొందరగా రండి.

జానకి:—ఎల్లుండి బేరగాళ్ళువస్తారు. నేను లేకపోయినా ధాన్యం అమ్మివెయ్యి.

అంధరూ రాట్నపుశాలలోకివెళ్ళేరు. ఇరవై రాట్నాలు రెండు ప్రక్కలా వరసలోఉన్నాయి. అప్పటికి అప్పుడే పదిమంది వచ్చి నూలుతీస్తున్నారు. అందరు జానకిరావు దగ్గరికి వచ్చేరు. వెంకటేశ్వరరావుకి అదంతా కన్నుల పండువుగా కనబడింది.

వెంకటే:—భేష్, జానకీ! నీలాంటివాళ్ళు లక్షకి ఒక్కడుఉన్నా మనకి ఈపాటికి స్వరాజ్యం వచ్చేదే. ఖద్దలనేత ఎక్కడ"

జానకి:—ఖద్దలూ ఇక్కడే. అంతే ఏమిటి? ఈ ఏడు ప్రత్తి పంటకూడా ఇక్కడే. చూస్తూ ఉండండి, ఇంకొక్క ఏడాది, రెండేళ్ళల్లో మీ ఊళ్లో కావలసిన ప్రతివస్తువు మీరేచేసుకునే లాగున చేసేస్తాము.

గవరయ్య:—లాంతర్లు చేయించలేరేమోనండి.

జానికి:—లాంతర్లంటే హరికేన్‌లాంతర్లలాటివి చేయలేమనుకో. కాని మన ఊరికి తగిన లాంతర్లుచాలు. కొన్నికొన్ని మనం చేయలేనివిఉన్నాయి. వాటి ఉపయోగం వీలయినంతవరకు మనం తగ్గించివేయాలి.

అక్కడినుండి జానకిరావు తనస్నేహితునికి ఆఊరు, చుట్టుప్రక్కల పొలాలు, తోటలు చూపించేడు. ఒకచోట ఒకచిన్నచెరువు, చుట్టూతోట చూసి వెంకటేశ్వరరావు ముగ్ధుడయ్యేడు. దొటా

నికల్ గార్డెన్స్‌ని మరపించే ప్రదేశాలు మనపల్లె టూళ్ళలోఉన్నా వాటిని గుర్తించలేని అంధులం అనుకున్నాడు.

అనాడు ఎగరబోతలో జానకిరావు పనిచేసేడు. అందరూ పనిచేస్తూంటే వెంకటేశ్వరరావు ఊరుకోలేక తానుకూడా ఒకచేట పుచ్చుకుని బయలుదేరి తల, ఒళ్ళు అంతా దూళితోనింపుకున్నాడు. ఆ ఎగరబోత అతనికి చాలా సరదా అనిపించింది.

ఇంటికి తిరిగివచ్చేటప్పుడు వెంకటేశ్వరరావు జానకీరావుతో "ధాన్యం అమ్మమని గవరయ్యకి చొప్పచెప్పేవు. ఏమీ లాగెయ్యడుకదా?" అన్నాడు.

"ఇక్కడివాళ్ళు ఎంతనమ్మకస్తులో నీకుతెలియదు. రైతులు ఒకళ్ళని ఒకళ్లు సాధారణంగా మోసంచేసుకోరు. పట్నపువాసనలు తగిలిన రయితులు దుర్మార్గంలో పడవచ్చు. కాని అక్కడక్కడ కొన్నిగ్రామాలు ఉన్నాయి. వాటిలోఉన్న ప్రజలు మాత్రం ఏకల్మషంలేకుండా, అసత్యం ఆడకుండా, అన్యాయం చేసుకోకుండాఉంటారు. నువ్వు అనుకునే దగాలన్నీ నువ్వుఉండే ఊళ్ళోనే, ఆపట్టణాల్లోనే" అంటూ ఆ గ్రామవాసులమీద తనకు గల నమ్మకాన్ని వివరించాడు.

రాత్రి భోజనాలయిన తరువాత జానకిరావు ఒక మూలగూటిలోంచి తొమ్మిదిరూపాయిల అయిదు కాస్లుతీసి వెంకటేశ్వరరావు దగ్గరికివచ్చి "నేను ఒకటి చెప్పుతాను. నువ్వు ఒప్పుకుంటావాలేదా?" అన్నాడు.

"ఏమిటదీ?"
"నీకు నామీద అంతనమ్మకం లేదూ?"
"సరే."

జానకిరావు అయిదురూపాయిలు తీసి వెంకటేశ్వరరావు చేతిలోపెట్టి దూరంగా నిలబడ్డాడు. వెంకటేశ్వరరావు "ఇదేమిటి? రామ, రామ, జానీ!" అని జానకిరావుకి ఇవ్వబోయేడు. జానకిరావు అతనిని ఆపేడు.

జానకీ:—ఇది నావిధి. నువ్వు స్నేహరీత్యా నాకు యిచ్చినా, నాకు నువ్వు అత్యవసరమైన సమయంలో దేవుడిలా సహాయంచేసేవు. అంచేత ఈ ఐదురూపాయిలకి ఎంత విలువవుందో నీకే తెలుసును. ఇవి నువ్వు తీసుకొనకతప్పదు. అందులో నీకుకూడాఖర్చుకి సొమ్ము అవసరం వుండేసమయంలో యిస్తున్నాను.

వెంకటే:—ఆదేమిట్రా? ఇదివరకు నాదగ్గర ఎన్నోసార్లు రెళ్లు, మూళ్ళు తీసుకుని అడిగినా ఇవ్వకుండా ఎగవేసేవాడివే? ఇప్పుడు వద్దన్నా యిస్తావేం?

జానకీ:—అదే నాలోమార్పు. ఇదివరకు నీకు ఇవ్వవలసిన బాకీకూడా తీర్చేస్తానులే.

వెంకటే:—చాల్లే అవి తీర్చనక్కరలేదు. ఇవి ఇవ్వడంచాలు.

అని జేబులోవేసుకున్నాడు. జానకిరావు చేతిలో ఉన్న డబ్బుచూసి "మరి ఉత్తరం వ్రాయడానికేనా నీదగ్గర డబ్బులేదన్నావు? నేను నిజం కాబోలని చాలా జాలిపడ్డాను. ఇదేమిటి?" అన్నాడు.

జానకీ:—డబ్బు నాదగ్గర లేకపోలేదు. కాని ఈ డబ్బు ఖర్చుపెట్టడానికి నాకు అధికారంలేదు.

వెంకటే:—అదేమిటి? ఇక్కడ డబ్బు సంపాదించి సరోజినిని పెళ్ళాడేస్తానన్నావు? పోనీ, సరోజినికి ఉత్తరం వ్రాయడం కోసమేనా కర్చుపెట్టేవు కావేం?

జానకీ:—నేను ఇక్కడ సంపాదించిన డబ్బుపెట్టి సరోజినిని పెళ్ళాడతాననే మొదట నీతో చెప్పేను, కాని ఇప్పుడు నేను స్వసుఖం కోసం ఆశపడడంలేదు. ఈఊరు వచ్చేక నా మనస్సుకి కలిగిన గొప్పమార్పుయిది. నాకు నా విద్యుక్తధర్మం నడపడంకంటె కావలసిందిలేదు. నాబుద్ధి ఇలా మారడం నాప్రజ్ఞవల్లకాదు. దేవుడే నన్ను ఈత్రోవలోకి తీసుకువచ్చేడు... ఈడబ్బు నేను కూరలూ, అవీ అమ్మి ప్రోగుచేసేను. ఎంతవరకు వీలయిందో అంతవరకు ఇది నాకష్టఫలమే. కొంతడబ్బు నాతిండికి, నాబట్టలకి అయింది. నాలుగురూపాయిలు రాట్నాలకని వడ్రంగికి, ఇచ్చేను. ఇవి మిగిలేయి. ఈపైన ధాన్యం అమ్మగా కొంతడబ్బు వస్తుంది.

వెంకటే:—ఎంతవస్తుంది?

జానకీ:—నావాటాకి రెండుగరిసెలు అయ్యేయి. వీటివల్ల ఏరెండువందలరూపాయిలో వస్తాయి. ముప్పయిరూపాయిలు గవిరెన్నకి పెట్టుబడి తాలూకు ఇవ్వాలి. ఇలా సంపాదించిన డబ్బులో కొంత మా అమ్మకి ఇవ్వాలా?

వెంకటే:—మీ అమ్మగారికో?

జానకీ:—అంత ఆశ్చర్యానికి ఏముంది? కొడుకులు సంపాదించి తల్లులకి ఇవ్వడం నీకు తెలియదూ? నా సంపాదనచూస్తే మా అమ్మకి ఎంత ఆనందంగా ఉంటుందో నీకు తెలియదూ?

వెంకటేశ్వరరావు ఆశ్చర్యంతో మాట్లాడలేకపోయాడు.

జానకీ:—నాచదువుకి ఎంతడబ్బు కర్చుపెట్టేడు మా అన్నయ్య? తక్కిన డబ్బు అన్నయ్యకి ఇచ్చేస్తాను. ఇదైనా ఆయన నాకోసం కర్చుపెట్టిన దానిలో నూరోవంతేనాఉండదు. అయినప్పటికీ, నాశక్తికొలదీ ఆయనకి నా సంపాదన అందించి సహాయం చేయాలి.

వెంకటేశ్వరరావు తన ఆశ్చర్యం ఇంక అణచుకోలేక పైకి వెలిబుచ్చేడు. "జానకీ! నువ్వు మాట్లాడేది నిజమా అబద్ధమా?" అన్నాడు.

జానకీ:—నీకు సరిగా వినబడడంలేదూ?

వెంకటే:—నీ అన్నగారంటే నీకు కోపంలేదా?

జానకీ:—కోపం ఎలాఉంటుంది? న్యాయంగా ఉండేవాడు ఎప్పటికైనా మంచిగానేఉంటాడు. తప్పుచేసినవాడు ఎప్పటికైనా తనతప్పు తెలుసుకుని పశ్చాత్తాపపడుతాడు. నేను ఇక్కడికి రావడం నామనస్సు పరిశుద్ధిచేసుకుందుకే.

వెంకటే:—మరి ఇంతడబ్బూ వీరికే ఇచ్చేస్తే సరోజినిమాట ఏంచేసేవు?

జానకీ:—అదే ఆలోచిస్తున్నాను.

మరునాడు ప్రొద్దున్నే జానకిరావు దూడలకి గడ్డివేసి, నీళ్ళుపెట్టి, పాలుపితికి అన్నీ గవిరెన్నకి వొప్పగించి ఒకపంచకట్టుకుని కండువావేసుకుని, రెండుపంచలు, రెండుకండువాలు మూటకట్టి, కిర్రుజోడుతొడిగి, కర్రతీసుకుని బయలుదేరేడు వెంకటేశ్వరరావుతో. అతడు "ఈవేషం ఏమిటి? యిలాగైతే బాగానేఉంది" అన్నాడు.

"నాకు ఉన్నది ఇది. నన్ను రావద్దంటావా?"

"క్షమించు బాబూ! నువ్వు ఎలావుంటేనేం? నువ్వు రావడమే నాకు కావలసింది" అని వెంకటేశ్వరరావు మరి విమర్శచేయలేదు.

## 22

రాత్రి తొమ్మిదిగంటలకి యిద్దరూ రాజమహేంద్రవరం చేరుకున్నారు. జానకిరావు వెంటనే తన యింటికి వెళ్ళదలచుకోలేదు. వెంకటేశ్వరరావు కూడా అతనిని తన ఇంటిదగ్గరే ఉండమనికోర్కి, అతనికై ఒకగదిని చూపించేడు. ఆ ఊరుదగ్గరకు చేరిన కొలదీ సరోజినిని చూడాలని

మనస్సు ఆతురతపడసాగింది. కాని అతడా కోరిక మ అపుకుని వివిధాలోచనలలో పడుక్కున్నాడు. వెంకటేశ్వరరావు తనస్నేహితునితో అన్నిసంగతులు మాట్లాడదామనుకున్నాడు, కాని తనపెళ్ళి హడావిడిలో తనకే ఊపిరితిరగలేదు. తాను పైడిపాలెం వెళ్లేటప్పుడు తొందరలో గంగమ్మతో కాని, రామానందంతో కాని చెప్పనేలేదు. మరునాడు వీలయినప్పుడు, లేకపోతే పెళ్ళిసమయంలో ఈసంగతి వాళ్ళకి చెప్పవచ్చుగదా అని ఊరుకున్నాడు.

మరునాడు ఉదయమే జానకిరావు లేచేడు. తన అలవాటు ప్రకారం గోదావరివైపు వెళ్ళేడు. స్నానంచేసి ఆతడిగుడ్డలతో యింటికి మరలేడు. కాని ఒక్కసారి తన ఇల్లుచూడాలని బుద్ధి పుట్టింది. అక్కడికి తనఇల్లు మైలు పైగాఉన్నా అలాగేవెళ్ళేడు. తన ఇంటిముందు ఒక్కసారి ఆగేడు. తలుపుసందుగుండా త న త ల్లి చీకటిలో ముగ్గుపెట్టుతున్నట్లు చూసేడు. ఆతనిలో ఒక్కసారిగ మాతృప్రేమ ఉప్పొంగిపోయింది. గుమ్మంమీద కాలువేసి తలుపుత్రోసేడు. కాని చటుక్కున ఆగి, తరువాత నెమ్మదిగా కలుసుకోవచ్చునని వేగంగా అక్కడినుండి అడుగులు వేశాడు. వీధితలుపు చప్పుడవడంవల్ల గంగమ్మ గుమ్మంవరకువచ్చి వీధిలోనికి తొంగిచూసి, అక్కడ ఎవరూలేకపోవడంవల్ల మళ్ళీ ఇంట్లోకి వెళ్ళిపోయింది.

తిన్నగా సరోజిని ఇంటివద్దకువెళ్ళి వీధి గుమ్మంముందు నిలబడ్డాడు జానకిరావు. ఊచలతో చేయబడ్డ తలుపులద్వారా లోపల అంతా కనబడుతూంది. అతనికి అక్కడ ఎవరూ కనబడలేదు. కాని ఏవో తాటాకుకుప్పలు ఉన్నాయి, కర్రలు పాతబడి, పందెరకు వెదుళ్లకట్టబడిఉన్నాయి. ఇవెందుకా అనుకున్నాడు జానకిరావు. ఏమేనా ఇక్కడా పెళ్ళికాదుగదా!......ఏమో, సరోజినికేనన్నమాటేమిటి? ఎవరేనా స్నేహితులు ఈ ఇల్లు ఏవిడిదిగానో అడిగిఉండకూడదు? ఏమయినా, ఈ సందేహం వెంకటేశ్వరరావును అడిగి తీర్చుకోవాలనుకున్నాడు. ఇంతలో, లోపల అటూయిటూ షికార్లు కొడుతున్నకుక్క, ఎలా పసి కట్టిందో కాని, జానకిరావు రావడం కనిపెట్టి గుమ్మందగ్గరకి ఒక్కపరుగునవచ్చి, ఎన్నోరోజులయి కనబడిన స్నేహితునివలె చూస్తూ, తోక ...నిలబడి, తలుపులక్రిందనుండి ఇవతలకి రావడానికి ప్రయత్నిస్తూంది. దీని ప్రవర్తనలోకూడా పరివర్తన కనిపెట్టేడు జానకిరావు. ఇదివరకు ఎప్పుడు చూసినా తన్ను వెంటాడకుండా వదలిపెట్టనికుక్క ఇప్పుడు అతిస్నేహంతో తన దగ్గరకి వచ్చింది. జానకిరావు లోపలకి రాకపోవడంవల్ల, తాను పైకి రాలేకపోవడంవల్ల ఆకుక్క సహాయార్థముగానో, లేక స్నేహసూచకంగానో అరవడం మొదలెట్టింది. ఇదిగాని ఎవరేనావచ్చి తన్ను చూస్తారని జానకిరావు అక్కడినుండి కదలిపోయి స్నేహితుని పెండ్లిగృహం చేరుకున్నాడు.

ఆరోజు పగలంతా జానకిరావు ఏదోవిధంగా తాను ఎరుగున్నవాళ్ళకి కనబడకుండా తప్పుకున్నాడు. స్నాతకంవేళలోకూడా ఇతడు తన ముసుకకద్దరు పంచకండువాలతోఉండి, కర్ర వదలిపెట్టకుండా ఎల్లప్పుడు నౌకర్లు కూర్చునేచోట కూర్చోవడంవల్ల ఇతడు జానకిరావని ఎవరూ కనిపెట్టనేలేదు.. నౌకర్లవైపు చూడడం గౌరవలోపం. బట్టలు మార్చి మంచివివేసుకొమ్మని వెంకటేశ్వరరావు ఎంతచెప్పినా వినలేదు జానకిరావు.

మధ్యాహ్నం ప్రత్యేకంగా భోజనంచేసి, ఎక్కడెక్కడో తిరిగి, ఫలహారం సమయంలోకూడా కనబడకుండా రాత్రి ఎనిమిదిగంటలకి ఇల్లుచేరుకున్నాడు జానకిరావు. అప్పటికప్పుడే పెళ్ళికొడుకు పీటఎక్కేడు. జానకిరావు ఒక్కనిమిషం అక్కడ నిలబడి తనగదిలోనికిపోయి కూర్చున్నాడు.

ఇంతలో రామానందం అక్కడికి వచ్చేడు. పురోహితుని మంచిమాటలాడి వెంకటేశ్వరరావు జానకిరావు గదిదగ్గరికి వెళ్ళేడు. "ఏంరోయి జానీ, పగలంతా ఎక్కడికి వెళ్లేవు? ఇక్కడేఉండు వస్తాను" అని వెళ్ళిపోయేడు. జానకిరావు సరేనన్నాడు. ఇంతలో చటుక్కున సరోజిని సంగతి జ్ఞాపకంవచ్చి "వెంకటేశం!'' అని పిలిచేను. కాని అప్పటికే అతడు వెళ్ళిపోయేడు. వెళ్లి రామానందాన్ని కలుసుకుని "మీకు ఇబ్బందిగా ఉంటుందేమో ముహూర్తం సమీపించేవరకు ఇక్కడ కూర్చోండి" అని అతనికి జానకిరావు కూర్చున్న గదిచూపించి వెళ్లిపోయేడు.

రామానందం గబగబాపోయి ఆగది ప్రవేశించేడు. కాని అతడు అనుకోని పని జరిగింది. ఒక్కక్షణం తెల్లబోయి అలాగే గుమ్మంలో నిలబడిపోయేడు. జానకిరావు రూపు కొంతమారినా, వేషంమారినా అతనిని వెంటనే ఆనుమాలు పట్టగలిగేడు. జానకిరావుమాట ఇంకా వెంకటేశ్వరరావుని అడగాలనుకున్నాడు కాని అతడు అప్పుడే వచ్చిఉన్నాడని అనుకోలేదు. ఎవరా అని జానకిరావు తలఎత్తిచూసేడు. తెల్లబోయి లేచినిలబడ్డాడు. ఈకలయిక అతడు ఓర్చుకోలేనిది. ఈకలయిక ఎప్పుడో ఈపైన జరుగుతుందని అతడెరిగివున్నా, ప్రస్తుతం దీనిని ఎదుర్కొగల్గిన స్థితిలో తానులేడు. అతడుకూడా దీనిని భావించలేదు ఈ సమస్యని ఎలా పరిష్కరించడమా అని చూసేడు. ప్రస్తుతం దీనినినుండి తప్పించుకుంటే తరువాత ఆలోచించుకోవచ్చుననుకొని ఒక్క అడుగులో రామానందం ప్రక్కనుండి బయటికి పారిపోయేడు. రామానందం ఇంతలో తాను చేయదలచుకున్నది నిశ్చయించుకున్నాడు, గుమ్మం ఆవతలకు అడుగువేసి ''జానకీ'' అని ఒక్కసారి గట్టిగా పిలిచేడు. ఆ ఒక్కపిలుపుకే జానకిరావు ఆగిపోయేడు. ఒక్క అడుగేనా ముందుకి వేయలేకపోయేడు. అతని హృదయం, దానితోపాటు శరీరం వణకిపోయినట్లయింది. "ఇలారా" అన్నాడు రామానందం. జానకిరావు మెల్లగాతిరిగి అన్న వెనుకనే గదిలో ప్రవేశించేడు. ఒకనిమిషం వరకు అన్నదమ్ములిరువురు ఒకరి హృదయాన్ని ఒకరు ముఖదర్పణాలద్వారా అర్థంచేసుకొన ప్రయత్నించేరు. కొంతవరకు సఫలులయ్యేరు. కాని జానకిరావు ధైర్యం చాలక ముఖం క్రిందకి వాల్చేడు.

రామానందం:—ఏంరా? మమ్మల్ని మరచిపోయేవా?

ఈమాటకి జానకిరావు నీరయిపోయేడు జానకిరావు. అతని కళ్ళలో నీళ్లునిండేయి. "అన్నయ్యా" అని అన్నపాదాలమీద పడిపోదామనే ఉద్దేశంతో వంగబోతూంటే రామానందం తమ్ముని పట్టుకుని దగ్గరగా తీసుకున్నాడు. ''జానకీ! నిన్ను నేను పూర్తిగా వదలిపెట్టివేసేననుకున్నావా?'' అన్నాడు. తన అన్నకూడా ఇంతగా మారిపోయేదని తెలుసుకునేటప్పటికి జానకిరావుకి ఆశ్చర్యంతో ఆనందబాష్పాలు కలిగేయి.

అన్నదమ్ములు కొలదిగానే మాట్లాడుకున్నారు. ఇంతలో కొందరు పెద్దమనుష్యులువచ్చి రామానందాన్ని పెళ్ళిహాలులోకి తీసుకుపోయేరు. జానకిరావు వెంటనే తిరిగివచ్చి దుప్పటీకప్పుకుని తన గదిలో పడుక్కున్నాడు. ఇంకా అతనికి తన పెళ్ళి సంగతి తెలియలేదు.

నికల్ గార్డెన్స్‌ని మరపించే ప్రదేశాలు మనపల్లెటూళ్ళలోఉన్నా వాటిని గుర్తించలేని అంధులం అనుకున్నాడు.

ఆనాడు ఎగరబోతలో జానకిరావు పనిచేసేడు. అందరూ పనిచేస్తూంటే వెంకటేశ్వరరావు ఊరుకోలేక తానుకూడా ఒకచేట పుచ్చుకుని బయలుదేరి తల, ఒళ్ళు అంతా ధూళితోనింపుకున్నాడు. ఆ ఎగరబోత అతనికి చాలా సరదా అనిపించింది.

ఇంటికి తిరిగివచ్చేటప్పుడు వెంకటేశ్వరరావు జానకిరావుతో ''ధాన్యం అమ్మమని గవరయ్యకి చొప్పచెప్పేవు. ఏమీ లాగెయ్యడుకదా?'' అన్నాడు.

"ఇక్కడివాళ్ళు ఎంతనమ్మకస్తులో నీకుతెలియదు. రైతులు ఒకళ్ళని ఒకళ్ల సాధారణంగా మోసంచేసుకోరు. పట్నపువాసనలు తగిలిన రయితులు దుర్మార్గంలో పడవచ్చు. కాని అక్కడక్కడ కొన్నిగ్రామాలు ఉన్నాయి. వాటిలోఉన్న ప్రజలు మాత్రం ఏకల్మషంలేకుండా, అసత్యం ఆడకుండా, అన్యాయం చేసుకోకుండాఉంటారు. నువ్వు అనుకునే దగాలన్నీ నువ్వుఉండే ఊళ్ళోనే, అపట్టణాల్లోనే" అంటూ ఆ గ్రామవాసులమీద తనకుగల నమ్మకాన్ని వివరించాడు.

రాత్రి భోజనాలయిన తరువాత జానకిరావు ఒక మూలగూటిలోంచి తొమ్మిదిరూపాయిల అయిదు కాగితాలుతీసి వెంకటేశ్వరరావు దగ్గరికివచ్చి "నేను ఒకటి చెప్పుతాను. నువ్వు ఒప్పుకుంటావాలేదా?'' అన్నాడు.

"ఏమిటది?"

''నీకు నామీద అంతనమ్మకం లేదు?''

"సరే.''

జానకిరావు అయిదురూపాయిలు తీసి వెంకటేశ్వరరావు చేతిలోపెట్టి దూరంగా నిలబడ్డాడు. వెంకటేశ్వరరావు "ఇదేమిటి? రామ, రామ, జానీ!" అని జానకిరావుకి ఇవ్వబోయేడు. జానకిరావు అతనిని ఆపేడు.

జానకి:—ఇది నావిధి. నువ్వు స్నేహరీత్యా నాకు యిచ్చినా, నాకు నువ్వు అత్యవసరమైన సమయంలో దేవుడిలా సహాయంచేసేవు. అంచేత ఈ ఐదురూపాయిలకి ఎంత విలువవుందో నీకే తెలుసును. ఇవి నువ్వు తీసుకొనకతప్పదు. అందులో నీకుకూడాఖర్చుకి సొమ్ము అవసరం వుండేసమయంలో యిస్తున్నాను.

వెంకటే:—అదేమిట్రా? ఇదివరకు నాదగ్గర ఎన్నోసార్లు రెళ్లు, మూళ్ళు తీసుకుని అడిగినా ఇవ్వకుండా ఎగవేసేవాడివే? ఇప్పుడు వద్దన్నా యిస్తావేం?

జానకి:—అదే నాలోమార్పు. ఇదివరకు నీకు ఇవ్వవలసిన బాకీకూడా తీర్చేస్తానులే.

వెంకటే:—చాల్లే అవి తీర్చనక్కరలేదు. ఇవి ఇవ్వడంచాలు.

అని జేబులోవేసుకున్నాడు. జానకిరావు చేతిలో ఉన్న డబ్బుచూసి "మరి ఉత్తరం వ్రాయడానికేనా నీదగ్గర డబ్బులేదన్నావు? నేను నిజం కాబోలని చాలా జాలిపడ్డాను. ఇదేమిటి?'' అన్నాడు.

జానకి:—డబ్బు నాదగ్గర లేకపోలేదు. కాని ఈ డబ్బు ఖర్చుపెట్టడానికి నాకు అధికారంలేదు.

వెంకటే:—అదేమిటి? ఇక్కడ డబ్బు సంపాదించి సరోజినిని పెళ్ళాడేస్తానన్నావు? పోనీ, సరోజినికి ఉత్తరం వ్రాయడం కోసమేనా కర్చుపెట్టేవు కావేం?

జానకి:—నేను ఇక్కడ సంపాదించిన డబ్బుపెట్టి సరోజినిని పెళ్ళాడతాననే మొదట నీతో చెప్పేను. కాని ఇప్పుడు నేను స్వసుఖం కోసం ఆశపడడంలేదు. ఈఊరు వచ్చేక నా మనస్సుకి కలిగిన గొప్పమార్పుయిది. నాకు నా విద్యుక్తధర్మం నడపడంకంటె కావలసిందిలేదు. నాబుద్ధి ఇలా మారడం నాప్రజ్ఞవల్ల కాదు. దేవుడే నన్ను ఈత్రోవలోకి తీసుకువచ్చేడు... ఈడబ్బు నేను కూరలూ, అవీ అమ్మి ప్రోగుచేసేను. ఎంతవరకు వీలయిందో అంతవరకు ఇది నాకష్టఫలమే. కొంతడబ్బు నాతిండికి, నాబట్టలకి అయింది. నాలుగురూపాయిలు రాట్నాలకని వడ్రంగికి, ఇచ్చేను. ఇవి మిగిలేయి. ఈపైన ధాన్యం అమ్మగా కొంతడబ్బు వస్తుంది.

వెంకటే:—ఎంతవస్తుంది?

జానకి:—నావాటాకి రెండుగరిసెలు అయ్యేయి. వీటివల్ల ఏరెండువందలరూపాయిలో వస్తాయి. ముప్పయిరూపాయిలు గవిరెన్నకి పెట్టుబడి తాలూకు ఇవ్వాలి. ఇలా సంపాదించిన డబ్బులో కొంత మా అమ్మకి ఇవ్వాలా?

వెంకటే:—మీ అమ్మగారికో?

జానకి:—అంత ఆశ్చర్యానికి ఏముంది? కొడుకులు సంపాదించి తల్లులకి ఇవ్వడం నీకు తెలియదూ? నా సంపాదనచూస్తే మా అమ్మకి ఎంత ఆనందంగా ఉంటుందో నీకు తెలియదూ?

వెంకటేశ్వరరావు ఆశ్చర్యంతో మాట్లాడలేకపోయాడు.

జానకి:—నాచదువుకి ఎంతడబ్బు కర్చుపెట్టేడు మా అన్నయ్య? తక్కువ డబ్బు అన్నయ్యకి ఇచ్చేస్తాను. ఇదైనా ఆయన నాకోసం కర్చుపెట్టిన దానిలో నూరోవంతేనాఉండదు. అయినప్పటికీ, నాశక్తికొలదీ ఆయనకి నా సంపాదన అందించి సహాయం చేయాలి.

వెంకటేశ్వరరావు తన ఆశ్చర్యం ఇంక అణచుకోలేక పైకి వెలిబుచ్చేడు. ''జానకీ! నువ్వు మాట్లాడేది నిజమా అబద్ధమా?" అన్నాడు.

జానకి:—నీకు సరిగా వినబడడంలేదూ?

వెంకటే:—నీ అన్నగారంటే నీకు కోపంలేదా?

జానకి:—కోపం ఎలాఉంటుంది? న్యాయంగా ఉండేవాడు ఎప్పటికైనా మంచిగానేఉంటాడు. తప్పుచేసినవాడు ఎప్పటికైనా తనతప్పు తెలుసుకుని పశ్చాత్తాపపడుతాడు. నేను ఇక్కడికి రావడం నామనస్సు పరిశుద్ధిచేసుకుందుకే.

వెంకటే:—మరి ఇంతడబ్బూ వీరికే ఇచ్చేస్తే సరోజినిమాట ఏంచేసేవు?

జానకి:—అదే ఆలోచిస్తున్నాను.

మరునాడు ప్రొద్దున్నే జానకిరావు దూడలకి గడ్డివేసి, నీళ్ళుపెట్టి, పాలుపితికి అన్నీ గవిరెన్నకి వొప్పగించి ఒకపంచకట్టుకుని కండువావేసుకుని, రెండు పంచలు, రెండుకండువాలు మూటకట్టి, కిర్రుజోడుతొడిగి, కర్రతీసుకుని బయలుదేరేడు వెంకటేశ్వరరావుతో. అతడు "ఈవేషం ఏమిటి? యిలాగైతే బాగానేఉంది'' అన్నాడు.

''నాకు ఉన్నది ఇది. నన్ను రావద్దంటావా?''

"క్షమించు బాబూ! నువ్వు ఎలావుంటేనేం? నువ్వు రావడమే నాకు కావలసింది'' అని వెంకటేశ్వర్రావు మరి విమర్శచేయలేదు.

## 22

రాత్రి తొమ్మిదిగంటలకి యిద్దరూ రాజమహేంద్రవరం చేరుకున్నారు. జానకిరావు వెంటనే తన యింటికి వెళ్ళదలచుకోలేదు. వెంకటేశ్వరరావు కూడా అతనిని తన ఇంటిదగ్గరే ఉండమనికోరి, అతనికై ఒకగదిని చూపించేడు. ఆ ఊరుదగ్గరకు చేరిన కొలదీ సరోజినిని చూడాలని

మనస్సు ఆతురతపడసాగింది. కాని అతడా కోరి కను ఆపుకుని వివిధాలోచనలలో పడుక్కున్నాడు. వెంకటేశ్వరరావు తనస్నేహితునితో అన్నిసంగతులు మాట్లాడదామనుకున్నాడు, కాని తనపెళ్ళి హడావిడిలో తనకే ఊపిరితిరగలేదు. తాను పైడిపాలెం వెళ్లేటప్పుడు తొందరలో గంగమ్మతో కాని, రామానందంతో కాని చెప్పనేలేదు. మరునాడు వీలయినప్పుడు, లేకపోతే పెళ్ళిసమయంలో ఈసంగతి వాళ్ళకి చెప్పవచ్చుగదా అని ఊరుకున్నాడు.

మరునాడు ఉదయమే జానకిరావు లేచేడు. తన అలవాటు ప్రకారం గోదావరివైపువెళ్ళేడు. స్నానంచేసి ఆతడిగుడ్డలతో యింటికి మరలేడు. కాని ఒక్కసారి తన ఇల్లుచూడాలని బుద్ధి పుట్టింది. అక్కడికి తనఇల్లు మైలు పైగాఉన్నా అలాగేవెళ్ళేడు. తన ఇంటిముందు ఒక్కసారి ఆగేడు. తలుపుసందుగుండా తన తల్లి చీకటిలో ముగ్గుపెట్టుతున్నట్లు చూసేడు. అతనిలో ఒక్కసారిగ మాతృప్రేమ ఉప్పొంగిపోయింది. గుమ్మంమీద కాలువేసి తలుపుత్రోసేడు. కాని చటుక్కున ఆగి, తరువాత నెమ్మదిగా కలుసుకోవచ్చునని వేగంగా అక్కడినుండి అడుగులు వేశాడు. వీధితలుపు చప్పుడవడంవల్ల గంగమ్మ గుమ్మంవరకువచ్చి వీధిలోనికి తొంగిచూసి, అక్కడ ఎవరూలేకపోవడంవల్ల మళ్ళీ ఇంట్లోకి వెళ్ళిపోయింది.

తిన్నగా సరోజిని ఇంటివద్దకువెళ్ళి వీధి గుమ్మంముందు నిలబడ్డాడు జానకిరావు. ఊచలతో చేయబడ్డ తలుపులద్వారా లోపల అంతా కనబడుతూంది. అతనికి అక్కడ ఎవరూ కనబడలేదు. కాని ఏవో తాటాకుకుప్పలు ఉన్నాయి, కర్రలు పాతబడి, పందెరకు వెదుళ్లుకట్టబడిఉన్నాయి. ఇవెందుకా అనుకున్నాడు జానకిరావు. ఏమేనా ఇక్కడా పెళ్ళికాదుగదా!......ఏమో, సరోజినికేనన్నమాటేమిటి? ఎవరేనా స్నేహితులు ఈ ఇల్లు ఏవిడిదిగానో అడిగిఉండకూడదు? ఏమయినా, ఈ సందేహం వెంకటేశ్వరరావును అడిగి తీర్చుకోవాలనుకున్నాడు. ఇంతలో, లోపల అటూయిటూ షికార్లు కొడుతున్నకుక్క, ఎలా పసి కట్టిందో కాని, జానకిరావు రావడం కనిపెట్టి గుమ్మందగ్గరకి ఒక్కపరుగునవచ్చి, ఎన్నోరోజులయి కనబడిన స్నేహితునివలె చూస్తూ, తోక ఊపు ...నిలబడి, తలుపులక్రిందనుండి ఇవతలకి రావడానికి ప్రయత్నిస్తూంది. దీని ప్రవర్తనలోకూడా పరివర్తన కనిపెట్టేడు జానకిరావు. ఇది వరకు ఎప్పుడు చూసినా తన్ను వెంటాడకుండా వదలిపెట్టనికుక్క ఇప్పుడు అతిస్నేహంతో తన దగ్గరకి వచ్చింది. జానకిరావు లోపలకి రాకపోవడం వల్ల, తాను పైకి రాలేకపోవడంవల్ల ఆకుక్క సహాయార్థముగానో, లేక స్నేహసూచకంగానో అరవడం మొదలెట్టింది. ఇదివిని ఎవరేనావచ్చి తన్నుచూస్తారని జానకిరావు అక్కడినుండి కదలిపోయి స్నేహితుని పెండ్లిగృహం చేరుకున్నాడు.

ఆరోజు పగలంతా జానకిరావు ఏదోవిధంగా తాను ఎరుగున్నవాళ్ళకి కనబడకుండా తప్పుకున్నాడు. స్నాతకంవేళలోకూడా ఇతడు తన ముటుకకద్దరు పంచకండువాలతోఉండి, కర్ర వదలిపెట్టకుండా ఎల్లప్పుడు నౌకర్లు కూర్చునేచోట కూర్చోవడం వల్ల ఇతడు జానకిరావని ఎవరూ కనిపెట్టనేలేదు.. నౌకర్లవైపు చూడడం గౌరవలోపం. ఆబట్టలు మార్చి మంచివివేసుకొమ్మని వెంకటేశ్వరరావు ఎంతచెప్పినా వినలేదు జానకిరావు.

మధ్యాహ్నం ప్రత్యేకంగా భోజనంచేసి, ఎక్కడెక్కడో తిరిగి, ఫలహారం సమయంలోకూడా కనబడకుండా రాత్రి ఎనిమిదిగంటలకి ఇల్లుచేరుకున్నాడు జానకిరావు. అప్పటికప్పుడే పెళ్ళికొడుకు పీటఎక్కేడు. జానకిరావు ఒక్కనిమిషం అక్కడ నిలబడి తనగదిలోనికిపోయి కూర్చున్నాడు.

ఇంతలో రామానందం అక్కడికి వచ్చేడు. పురోహితుని మంచిమాటలాడి వెంకటేశ్వరరావు జానకిరావు గదిదగ్గరికి వెళ్ళేడు. "ఏంరోయి జానీ, పగలంతా ఎక్కడికి వెళ్లేవు? ఇక్కడేఉండు వస్తాను" అని వెళ్ళిపోయేడు. జానకిరావు సరేనన్నాడు. ఇంతలో చటుక్కున సరోజిని సంగతి జ్ఞాపకంవచ్చి "వెంకటేశం!" అని పిలిచేసు. కాని అప్పటికే అతడు వెళ్ళిపోయేడు. వెళ్లి రామానందాన్ని కలుసుకుని "మీకు బడలికగా ఉంటుందేమో ముహూర్తం సమీపించేవరకు ఇక్కడ కూర్చోండి" అని అతనికి జానకిరావు కూర్చున్న గదిచూపించి వెళ్లిపోయేడు.

రామానందం గబగబాపోయి ఆగది ప్రవేశించేడు. కాని అతడు అనుకోని పని జరిగింది. ఒక్కక్షణం తెల్లబోయి అలాగే గుమ్మంలో నిలబడిపోయేడు. జానకిరావు రూపు కొంతమారినా, వేషంమారినా అతనిని వెంటనే అనుమాలు పట్టగలిగేడు. జానకిరావుమాట ఇంకా వెంకటేశ్వరరావుని అడగాలనుకున్నాడు కాని అతడు అప్పుడే వచ్చిఉన్నాడని అనుకోలేదు. ఎవరా అని జానకిరావు తలఎత్తిచూసేడు. తెల్లబోయి లేచినిలబడ్డాడు. ఈకలయిక అతడు ఓర్చుకోలేనిది. ఈకలయిక ఎప్పుడో ఈపైన జరుగుతుందని అతడెరిగివున్నా, ప్రస్తుతం దీనిని ఎదుర్కోగల్గిన స్థితిలో తానులేడు. అతడుకూడా దీనిని భావించలేదు ఈ సమస్యని ఎలా పరిష్కరించడమా అని చూసేడు. ప్రస్తుతం దీనినినుండి తప్పించుకుంటే తరువాత ఆలోచించుకోవచ్చుననుకొని ఒక్క అడుగులో రామానందం ప్రక్కనుండి బయటికి పారిపోయేడు. రామానందం ఇంతలో తాను చేయదలచుకున్నది నిశ్చయించుకున్నాడు. గుమ్మం అవతలకు అడుగువేసి ''జానకీ'' అని ఒక్కసారి గట్టిగా పిలిచేడు. ఆ ఒక్కపిలుపుకే జానకిరావు ఆగిపోయేడు. ఒక్క అడుగేనా ముందుకి వేయలేకపోయేడు. అతని హృదయం, దానితో పాటు శరీరం వణకిపోయినట్లయింది. "ఇలారా" అన్నాడు రామానందం. జానకిరావు మెల్లగాతిరిగి అన్నవెనుకనే గదిలో ప్రవేశించేడు. ఒకనిమిషం వరకు అన్నదమ్ములిరువురు ఒకరి హృదయాన్ని ఒకరు ముఖదర్పణాలద్వారా అర్థంచేసుకొన ప్రయత్నించేరు. కొంతవరకు సఫలులయ్యేరు. కాని జానకిరావు ధైర్యం చాలక ముఖం క్రిందకి వాల్చేడు.

రామానందం:—ఏంరా? మమ్మల్ని మరచిపోయేవా?

ఈమాటకి జానకిరావు నీరయిపోయేడు జానకిరావు. అతని కళ్ళలో నీళ్లునిండేయి. "అన్నయ్యా" అని అన్నపాదాలమీద పడిపోదామనే ఉద్దేశంతో వంగబోతూంటే రామానందం తమ్ముని పట్టుకుని దగ్గరగా తీసుకున్నాడు. ''జానకీ! నిన్ను నేను పూర్తిగా వదలిపెట్టివేసేననుకున్నావా?'' అన్నాడు. తన అన్నకూడా ఇంతగా మారిపోయేడని తెలుసుకునేటప్పటికి జానకిరావుకి ఆశ్చర్యంతో ఆనందబాష్పాలు కలిగేయి.

అన్నదమ్ములు కొలదిగానే మాట్లాడుకున్నారు. ఇంతలో కొందరు పెద్దమనుష్యులువచ్చి రామానందాన్ని పెళ్ళిహాలులోకి తీసుకుపోయేరు. జానకిరావు వెంటనే తిరిగివచ్చి దుప్పటీకప్పుకుని తన గదిలో పడుక్కున్నాడు. ఇంకా అతనికి తనపెళ్ళి సంగతి తెలియలేదు.

ఇంతల్లో గంగమ్మకూడావచ్చి తోటిస్త్రీలతో మాట్లాడుతూ లోపల కూర్చున్నది.

మాడుముళ్ళూ పడ్డాయి. అబాజాబభంత్రీల ధ్వనితో జానకీరావు ఆలోచనలు అంతమై పోయేయి. అయినా ఒకపావుగంటసేపు అలాగే వడుకున్నాని, తరువాత ఒక్కసారి వాకిలి కిటికీ దగ్గరకివచ్చి నిలబడి లోపల చూసేడు. ఎదురుగా వెంకటేశ్వరరావు, అతవి ఎడమప్రక్కని అతని భార్య చేతులుజోడించి నిలబడిఉన్నారు. జానకీ రావుకి తన వివాహంమాట జ్ఞాపకానికి వచ్చింది. తనప్రక్కని సరోజిని ఎప్పుడైనా అలా నిలబడు తుందా, అంత అదృష్టం వుంటుందా అనుకున్నాడు. ఆ ఆలోచన అతని మనస్సుని కలచివేసింది. వెంటనే తనగదిలోనికిపోయి ఆ ఆలోచనలతో పడుక్కున్నాడు.

తరువాత సరోజిని, శంకరయ్య వచ్చేరు. రామానందం శంకరయ్యని చూసినా అది ఆయనతో మాట్లాడానికి సమయంకాదని ఆయనకి కనబడకుండా తాను ఉన్నచోటనే కూర్చున్నాడు. సరోజిని ఎవరినీ ఎరుగకపోవడంవల్ల దూరంగా కూర్చుంది. గంగమ్మ కనబడింది. కాని దూరంగా ఉండడంచేత తరువాత పలుకరించవచ్చునని కూర్చుంది.

గంగమ్మ తనతోటివారితో లోకాభిరామాయణం వేస్తూ అప్పుడప్పుడు పెండ్లివేడుకచూస్తూ, తన కొడుకు తనకి కనబడతాడా, ఎప్పుడైనా వాడికి పెళ్ళిఅవడంచూస్తానా అనుకుంటూవున్నది. ఇంతలో ఎవరో స్త్రీలు వెళ్ళిపోతూంటే వారిని దిగబెట్టడానికి వెళ్ళి జానకీరావుఉన్న గదిముందు నుండివస్తూంది. జానకీరావు పచారుచేస్తున్నాడు. మొదట అతడు వెనుదిరిగి ఉండడంచేత ఆమె కనిపెట్టలేక గుమ్మం దాటివెళ్ళింది, కాని అతడు తనకుమారుడు కాడుగదా అన్నట్లుతోచింది ఆమెకు. ఆ బుజాలు, కాళ్లు, నడక మాత్రం అత నివేకాని ఆ మొద్దుపంచ, మాసినజుట్టు మాత్రం అతనివిలాలేవు. అయినా చూద్దామని వెనక్కి వచ్చి గుమ్మంలో నిలబడింది. జానకీరావు వెనక్కి తిరిగి తల్లినిచూసేడు. "అమ్మా" అన్నాడు. గంగమ్మ తనకొడుకునిచూసింది. అతని పిలుపు విన్నది. ఆమె ఆశ్చర్యంతోనిండి అతని దగ్గరకి వచ్చి "జానకీ! నువ్వేరా నాయనా? ఎలాగు న్నావు? ఎప్పుడు వచ్చేవు? నాకు కనబడలేదేం చిట్టితండ్రీ! నీకోసం ఇంత బెంగపెటుకుని కూర్చుంటే? పోనీ ఒక్కసారి కనబడేరాకూడదు ఇక్కడికి? నన్నింతగా ఏడిపించాలా?" అన్నది. తనతల్లి మాటలకి ఏమని సమాధానం చెప్పాలో తోచిందికాదు జానకీరావుకి. అతడు ఆమెను చూడ డానికి వెళ్లేడు. కాని ఆమెకు కనబడలేదు. ఆవిషయంకాని, తన హృదయంలోని విషయాలు కాని ఆమెకేమితెలుసును! "అమ్మా, పోనిద్దూ. ఇక్కడ చూసేవుకదూ" అన్నాడు. కాని తాను ఆమెను చూడడానికి ఆ ఉదయం పడిన తాప త్రయం జ్ఞాపకం చేసుకుని తాను అన్నమాటకి సిగ్గుపడ్డాడు. గంగమ్మ అతని తలను చేతితో నిమురుతూ అతని దుస్తులు మారిపోవడంచూసి ఆశ్చర్యపడ్డది. ఆతని పెళ్ళిమాట కొడుకుతో చెప్పుదామనుకునే ఉత్సాహంలోవున్నది గంగమ్మ తల్లి. యింతలో గదిగుమ్మందగర అడుగుల చప్పుడు. ఏవో అని తిరిగి చూచేసరికి సరోజిని ప్రత్యక్షం!

ఆక్షణంలో సరోజినికి ఒకవింతభావం కలి గింది. జానకీరావుని చూడగానే ఆమెకు సాధా రణంగా ఆశ్చర్యంవేసినా దానికితోడు సిగ్గుకూడా క్రొత్తగా ఆవరించింది. ఇరవరకెన్నడూ జానకీ రావు ముందు ఆమె ఇట్టి లజ్జ పడి యెరుగదు. అది ఈసమయంలో ఆమెను వెంటనే మాట్లాడనీయ కుండా అరికట్టివేసింది.

జానకీరావుకూడా ఆమెనుచూసి కొద్దిగా సిగ్గు పడ్డాడు. కాని అతనికి తమ వివాహవిషయం ఇంకా తెలియదు కనుక తనతల్లికి ఆమెను పరిచయం చేయడం ఎల్లాగా అని భయపడుతున్నాడు. గంగ మ్మ సరోజినిచూసి "ఇదిగో సరోజినీ!" అంది. సరో జిని "ఏమండి అత్తగారూ" అంది. ఈ సంభాషణ విని తెల్లబోయేడు జానకీరావు. తాను లేనప్పుడు ఏవో సమస్యా పరిష్కారాలు జరిగిపోయేయి అను కున్నాడు. సరోజినితో అన్నాడు "అత్తగారు అంటే?" అని. సరోజిని పెంకితనంగా "అంటేమీ అమ్మగారన్నమాట" అన్నది. ఈసంభాషణఇంకా నడచేదేకాని ఇంతలో వెంకటేశ్వరరావు ప్రత్యక్ష మయ్యేడు. తల్లి, కొడుకు, కోడలు వీరు ముగ్గుర్ని చూడగానే అతడు ఆనందం పట్టజాలక ఒక్కసారి నవ్వేడు. "జానకీ! మీ అమ్మగారు ఎంతబెంగ పెట్టుకున్నారో చూడు. పోనీ సరోజినిమాట మాత్రమేనా ఎప్పుడేనా ఆలోచించేవా? సరోజినీ, ఇంకా అడిగేవాలేదా?" అన్నాడు. ఇంతలో రామానందం, శంకరయ్యలుకూడా అక్కడికి వచ్చేరు.

గంగమ్మ జానకీరావుని ఇంటికి వచ్చివేయ మన్నది. అతడు మరునాడు ఉదయమే వస్తా నన్నాడు. వెంకటేశ్వరరావుకూడా అలాగేచెప్పి గంగమ్మని ఒప్పించేడు. రామానందం కూడా అందుకు వ్యతిరేకంగా ఏమీచెప్పలేదు. తనకొడుకు మరునాడు తన ఇంటికి వస్తాడనే ఆనందంతో గంగమ్మ రామానందంతో ఇంటికి మరలింది. జానకీరావు తాను మరునాడు ఉదయం ఆమె యింటికికూడా వస్తానని ఒప్పించి పంపించేడు సరోజినిని.

ఆరాత్రి చాలసేపు జానకీరావు వెంకటేశ్వర రావులు మేలుకునేఉన్నారు. వెంకటేశ్వర్లు తాను చేసిన ప్రయత్నాలు, సరోజిని సుస్వభావం, రామానందం గంగమ్మల పరివర్తన జానకీరావుకి చెప్పి, అతని వివాహం అయిదురోజుల తరువాతని చెప్పేడు.

సరోజినిని తాను పెళ్లాడడానికి తనతల్లి, అన్న గారు ఒప్పుకోనటం జానకీరావుకి ఆనందంగానే ఉంది. కాని ఇప్పుడొక క్రొత్త చిక్కు వచ్చి పడింది. తాను సన్యాసం పుచ్చుకున్నంతపని చేసేడు. ఇప్పుడు భోగలాలస లేదు. తుదకు సన్నని బట్టలుకూడా వదలివేసేడు. అతడు నేడు కష్ట పడి పనిచేయడానికే ఇష్టపడతాడు. కద్దరు బట్టలనే కడుతాడు, పల్లెటూరిలోనే నివసించి, పల్లెటూరి ప్రజల జీవితాన్ని సుఖప్రదంచేయడం తనవిధి అని నిశ్చయించుకున్నాడు. పొలంకూడా తానే దున్నుకుని, తనతిండి తానే సంపాదించుకోవాలనే అతని నిశ్చయం. తన ఈ నిశ్చయాలను ఎన్ని అడ్డులువచ్చినా లెక్కలేకుండా ఆచరణలో పెట్టాడు. కాని ఇప్పుడు సరోజినిని పెళ్ళాడితే తన భావి జీవితం ఎలా గడుస్తుంది? తన నిశ్చయ ప్రకారం జరుగుతుందా? సరోజిని తనతో ఏమాత్రం సహకారం చేస్తుంది? తనతో ఐక్యతగా ఉంటుందా లేక తనను, తనపనులనుచూసి అసహ్యించు కుంటుందా? ఈసందేహం ముందే తొలగించుకో వాలికాదా? పెళ్ళి అయిన తరువాత ఎడమూతులు పెడమూతులు పెట్టుకునేకన్న ముందే అదో ఇదో నిశ్చయించుకుంటే మంచిదికాదా? కాని సరోజిని ప్రేమ యింతలో విడిపోయేదా? అట్టిది పాశ్చా త్యుల ప్రేమ అయితే అనవచ్చు, కాని భారత రమణి నిష్కల్మషప్రేమకు ప్రతి[illegible]

ఈమాత్రపు కారణాలకొరకు తన ప్రేమను విసర్జించేటంతటి ప్రేమహీనయా?

తాను అవలంబించిన నూతన మార్గం తాను వదలివేసిన మార్గంకంటె ఎన్నోరెట్లు ఉత్తమమైనదే. తాను ఈ నూతన జీవితంలో ప్రస్తుతం ఉన్నాడని తెలిసికూడా ఆమె తన్ను ప్రేమించింది కాని తాను ఇకెన్నడు ఈ నూతన జీవితాన్ని వదలిపెట్టడని ఆమెకు తెలియునా? తెలిస్తే ఆమె ప్రవర్తన ఏలాగు ఉంటుంది? తనకు ఆమెపై ప్రేమలేకపోలేదు. కాని ఈప్రేమకు, ఇదివరకు కాలేజీ జీవితంలో ఆమెపై ఉన్న ప్రేమకు తేడాఉన్నట్లు అతడు తెలుసుకున్నాడు. స్నోలు, ఫేస్‌పౌడర్లు మొదలైన విలాసాలు అతనికి హేయం మాత్రమే కలిగిస్తాయి. ఇక అతనిలో నిర్మలమైన ప్రేమ మాత్రమే మిగిలిపోయింది. అది నిశ్చలమైనది, నిష్కల్మషమైనది. అయినప్పటికీ తాను సరోజినితో తన నిశ్చయం సంగతి పూర్తిగాచెప్పి అప్పుడు ఆమె తనషరతులకు మనస్ఫూర్తిగా అంగీకరించితేనే గాని తాను ఆమెను పెండ్లియాడకూడదు. అయిదు రోజుల్లోనే తమ పెళ్ళిముహూర్తం కనుక ఈలోపుగానే ఏదో తేల్చుకోవాలి. ఉదయం ముందు ఆపనే చూడాలి.

తన అన్నగారిమాట ఏలాగో ఒకలాగున చూడవచ్చు కాని తన్ను అతిప్రేమతో చూసుకునే తల్లిమాట? ఆమె తాను అవలంబించిన నూతన జీవితాన్ని ఏదృష్టిలో తీసుకుంటుంది? అన్నదగ్గర ఆమెను వదలివేయడం మంచిదా లేక తనతో తీసుకునివెళ్ళడం మంచిదా?

మొత్తానికి తనవారందరు ఎంత అడ్డుపడినా తన కర్తవ్యాన్ని మాత్రం విడువకూడదని అనుకున్నాడు. తన ఉద్దేశాలన్నీ వెంకటేశ్వరరావుకి చెప్పేడు. అతడు జానకిరావుని చీవాట్లుపెట్టి "నీకేం బుద్ధిఉందా లేదా? సుఖంగా కూర్చోరా పెళ్ళిచేస్తాం అంటే పొలాలమ్మటపోతానో అని ఏడుస్తావేమిటి?" అన్నాడు. కాని జానకిరావు మాత్రం చలించలేదు.

# 23

ఉదయం ఎవరూ లేవకముందే జానకిరావు వీధిలోకి బయలుదేరేడు. గోదావరి ఒడ్డున తన కాలకృత్యాలన్నీ తీర్చుకుని ఆరుగంటల సమయానికి ప... టికి చేరుకున్నాడు. సరోజిని కాఫీ కలుపుతూంది. జానకిరావు ఇంత ప్రాతఃకాలమే వస్తాడని ఆమె అనుకోలేదు. అతని తడిబట్టలు చూసి "గోదావరికి వెళ్ళేరా?" అంది. అవునన్నాడు. ఎప్పుడు గోదావరి ముఖం ఎరుగని జానకిరావు గోదావరి స్నానం చేసేడంటే ఆమె ఆశ్చర్యపడ్డది; "పోనీయండి, వేడినీళ్ళు సిద్ధంగా ఉన్నాయి" అంది. అక్కరలేదన్నాడు. జానకిరావు. సోఫాచూపించింది కూర్చుందుకు. చాపవేసుకుని కూర్చున్నాడు. కాఫీగ్లాసు చేతికి ఇవ్వబోయింది. కాఫీ త్రాగడం లేదన్నాడు. జానకిరావు వింతప్రవర్తనచూస్తే ఆమెకు మరొకవిధంగా తోచింది. ప్రాయశః ఇతడు పరకాంతాసక్తుడై తనను త్యజించడానికి రాలేదుగదా? ఆమెకు విలాసపదార్థాలంటే ఇష్టమే. కాని జానకిరావు వాటిని వదలివేస్తున్నాడంటే ఆమెకు ఆయిష్టతలేదు. ఇది తనపై నిర్లక్ష్యభావంచేతనేమోనని అతనిని పరీక్షించిచూసింది. అట్టిది ఆమెకు ఏమీ కనబడలేదు. కాని తానెన్నడు అనుకోని ఒక క్రొత్తసమస్య వచ్చిపడింది పరిష్కారానికి. "మీరిలా మారిపోయేరేం?" అని సరోజిని అడిగినది.

జానకిరావు ఒక్కక్షణం ఆలోచించేడు. తరువాత సరోజినితో యిలా అన్నాడు: "నేనుచెప్పేది జాగ్రత్తగావిను. తొందరపడి దురభిప్రాయాలను తెచ్చుకోకు. నాకు నిన్ను పెళ్ళాడాలని మనస్ఫూర్తిగావుంది. కాని, ముందు నువ్వు అందుకై కొన్నిషరతులకు ఒప్పుకోవలసివుంది. అవి కష్టమైనవికావు. అలా చేయడానికి నామీద ప్రేమ, విశ్వాసం ఉంటేచాలు, నా నిశ్చయం చెప్పుతున్నా విను. నాజీవితం యిప్పుడు స్థిరపడిపోయింది. నేను పైడిపాలెంలోనే స్థిరంగా ఉండిపోతాను. నా తిండి వ్యవసాయంవల్ల. నావృత్తి ఆ గ్రామప్రజలను జ్ఞానవంతులుగాచేసి ఉద్ధరించడము. వారిలో యిప్పటికి చాలా పనిచేసిఉన్నాను. ఇంకా ఎంతో చేయవలసివుంది. వారిని సగం సగం తయారుచేసి వదలివేయకూడదు. ఆఊరు ఒక్కటేకాదు, ఆ చుట్టుప్రక్కల చాలా పల్లెటూళ్ళు ఉన్నాయి. ఈవిధంగా నా భావిజీవితం అంతా పల్లెటూళ్ళలోనే జరుగుతుంది. పల్లెటూరి జీవితానికి ఉలెన్‌సూట్లు, హేట్‌బూట్లు, స్నో, ఫేస్‌పౌడర్లు అక్కరలేదు. ఎవరు తయారుచేసుకున్న బట్టలు వారికిచాలు. ఒకపాక నాలుగుచాపలు చాలు. ఇంతటితో ఆపల్లెటూరి జీవితం ప్రశాంతంగా, సుఖవంతంగా గడుస్తుంది. కొన్నిలక్షలు ఖర్చుపెట్టినా యిటువంటి పట్టణంలో అటువంటి సుఖమయజీవితం మనకి లభించదు. ఈకారణాలవల్ల నేను పట్టణ ప్రపంచాన్నివదలి గ్రామ ప్రపంచంలోనే ఉండిపోతాను. ఇప్పుడు నీకు నన్ను పెళ్ళిచేసుకోవాలనే ఉంటే, నువ్వు నాతోవచ్చివేసి ఆపల్లెటూళ్లలో వాటికి తగినట్లుగానే ఉండాలి. ఇందులో నీకేమీ బలవంతం లేదు. బాగా ఆలోచించి నీయిష్టంవచ్చినట్లు చెయ్యి. నువ్వు ఏంచేసినా నాకు ఏమీ కోపంవుండదు" అంటూ జానకిరావుచెప్పాడు.

సరోజిని ఒకక్షణం కళ్ళుమూసి ఆలోచించి, జానకిరావుతో "అయితే మీరు ఆ పల్లెటూరు వదలిపెట్టరన్నమాట?" అన్నది.

"వదలిపెట్టడానికి వీలులేదు. ఇది నా నిశ్చయం అని చెప్పేను."

"తప్పదూ?"

"తప్పదు."

"అయితే యింక దీనిలో నేను ఆలోచించి చేయవలసినది ఏమీలేదు. నేను చేయవలసినది ఒక్కటే, మీతోటి రావడమే."

"నువ్వు బలవంతంమీద కాక మనస్ఫూర్తిగా ఒప్పుకోవాలి."

"మనస్ఫూర్తిగా ఒప్పుకుంటున్నాను."

జానకిరావుకి అపరిమితసంతోషంవేసింది. తనకు అంతకన్న కావలసింది ఏమిటి? ఆమె చేతులను తనచేతులలోకితీసుకుని "సరోజినీ! ఈ రోజుననే నిజంగా నన్ను నీవు, నిన్ను నేను తెలుసుకున్నాం" అన్నాడు.

తరువాత జానకిరావు అక్కడ జరిగే పెళ్లి పనులన్నీ చూసి తిన్నగా తన యింటికివెళ్ళేడు. రామానందం ఇంట్లోలేడు. తన తల్లి పొయ్యిలో నిప్పు రాజేస్తూంది. జానకిరావునిచూడగానే ఆమె ప్రాణం లేచివచ్చినట్లయింది. జానకిరావు పిచ్చెత్తినట్లు ఒక్కసారి యిల్లంతా గాలించివేసేడు. గంగమ్మ "కాఫీ కాచి ఉంచేనురా నీకోసం" అంది. అతడు అక్కర్లేదన్నాడు. "ఏం?" అంది. "వదలిపెట్టేనన్నాడు.

గంగమ్మ:—అదేమిరా? ఇంకా ఏమేనా వదలిపెట్టేవేమిటి?

జానకీ:—ఆ, చాలా వదలిపెట్టేను. ఇదివరకు ఉన్నవన్నీ వదలిపెట్టేను. ఇప్పుడు నాకు కావలసినవన్నీ నాలుగు బట్టలు, ఇంత తిండి. ఈపైన నేను ఆ పల్లెటూరిలోనే ఉండిపోతున్నాను.

గంగమ్మ:—అదేమిటిరా అలా అంటావు? సరిగా మాట్లాడు. రేపు పెళ్ళికూడా చేసుకుంటున్నావు.

జానకి:—ఈసంగతి సరోజినితో అప్పుడే చెప్పివేసేను. ఒప్పుకుంది. చదువుకున్నది కనుక నేను చెప్పింది వెంటనే బోధపడింది. నీకు నేను చేసే పని ఏమిటో వెంటనే బోధపడదు. నేను మా తల్లి ం ఇక్కడ ఉండను. పెళ్ళి అయిపోగానే మళ్ళీ వెళ్ళిపోతున్నాను. ఈ పైన నేను సంపాదించుకునేదే నా ఆస్తి. నువ్వు నీ ఇష్టంవచ్చినన్నాళ్ళు అన్నయ్యదగ్గర ఉండు. తరువాత నాదగ్గరికిరా.

గంగమ్మ చాలవరకు చెప్పిచూసింది. కాని జానకిరావు తన నిశ్చయం వదలలేదు. ఆఖరున గంగమ్మ ''పోనీరా, నన్ను ఎప్పుడూ ఇల్లాగే వేపుకునితిన్నావు. వచ్చి నీదగ్గరే ఉంటానులే. ఆ పల్లెటూళ్ళో మిమ్మల్నిద్దరినీ చూసేవాళ్ళెవరు?'' అన్నది.

జానకిరావు తనవదినేగారితోకూడా తన నిశ్చయంచెప్పి ఆమె అనుజ్ఞకూడా తీసుకున్నాడు. ఇంతలో రామానందంవచ్చి కొంతడబ్బు యిచ్చేడు. అది తీసుకుని జానకిరావు బయలుదేరేడు పెళ్ళి సామానుకొనడానికి.

గంగమ్మ, రమణమ్మ రామానందంతో జానకిరావు సంగతి అంతాచెప్పేరు. రామానందం ఏమీ మాట్లాడలేదు.

జానకిరావు వెంటనే పైడిపాలేనికి ఒకమనిషిని పంపించేడు. ధాన్యం అమ్మినడబ్బుతోసహా గవిరెన్న, గవరయ్య, మరి నలుగురు రైతులు బయలుదేరి పెళ్ళిసమయానికి సూర్యభవనం జేరుకున్నారు.

పెళ్ళిపందెరఅంతా బంధువులతో, స్నేహితులతో కిటకిటలాడిపోతున్నది. సరోజినీ జానకిరావుల పెండ్లి శుభప్రదంగా జరిగింది పెండ్లిచూడడానికి వచ్చిన పెద్దమనుష్యులంతా రామానందాన్ని "ఈ వివాహానికి ఒప్పుకోవడంవల్ల చాలా ఉదారత చూపించేరు. ఇతరులకు మార్గదర్శకులయ్యేరు'' అని అభినందించేరు.

తనకోడలిని, కొడుకుని పెండ్లిపీటమీద చూసేటప్పటికి గంగమ్మకి అపరిమితానందం కలిగింది. ఆరోజున తనకోడలు ఆమెకు మరీ అందంగా కనబడింది. సాక్షాత్తు లక్ష్మియే తనకోడలయిందనుకున్నది. అది పట్టలేక అందరితో చెప్పిందికూడా, జానకిరావుకి తన ప్రియురాలి పాణిగ్రహణం ఆనందదాయకమే. సరోజినికి జానకిరావుని పెళ్లాడడంకన్న కావలసినదిలేదు. వీరందరికన్న ఎక్కువగా వెంకటేశ్వరరావు తన ప్రయత్నాలన్నీ యీ విధంగా సఫలమయినవికదా అని పొంగిపోయేడు. ఆరాత్రి హడావిడి, వేళాకోళాలు, సరంజాములు, కేకలు, చప్పట్లు అన్నీ అతనిపాలే.

* • •

పెండ్లి జరిగిన ఇరువదిరోజుల తరువాత ఒకనాడు ఒకరెండెడ్లబండీపైన జానకిరావు, సరోజిని, గంగమ్మ పైడిపాలేనికి బయలుదేరేరు. సరోజినిని వదలిపెట్టి తానక్కడ ఉండి చేసేది ,ఏమిటా అని ఆలోచించగా ''ఏమీలే''దని తోచడంవల్ల శంకరయ్యకూడా మరొకబండీ చేసుకుని వారి వెనుకనే పైడిపాలేనికి బయలుదేరేడు. వెంకటేశ్వరరావు కొన్నిరోజులయిన తరువాత తానుకూడావచ్చి జానకిరావుని కలుసుకుని అతని ఉద్యమంలో అతనికి సహాయపడతానని చెప్పేడు.

—అఖర్—

# అది పోవాలి! ఇది రావాలి!

అగ్రజాతులూ
అంత్యజాతులూ
రంగుజాతులూ
కర్మజాతులూ
ధనిక జాతులూ
పేద జాతులూ
కల్మషగోడలు
గర్వపుటీర్ష్యలు
అంతస్థులు అవి పోవాలి!
ఒకటేజాతి మానవజాతి
ఒకటేసంధి ప్రేమవుసంధి
అందరిలో నిది రావాలి!
నాదో మతము
నీదో మతము
నాకో దేవుడు
నీకో దేవుడు
నాకే స్వర్గము
నీకే నరకము
సంకుచితంబగు
చవట నమ్మకం
మతస్థులలో నది పోవాలి!
ఒకటే మతము
ప్రపంచమతము
ఒకడే దేముడు
ప్రేమమె దేముడు
ఒకటే స్వర్గము
స్వతంత్ర స్వర్గము
విశాల హృదయం
విశాల భావం
అందరిలోనిది
రావాలి!
అది పోవాలి!
ఇది రావాలి!